# వ్యవసాయ ఋణాలు

# వ్యవసాయ ఋణాలు

మన దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం ఒక ముఖ్యమైన రంగం. వ్యవసాయోత్పత్తిని, ఉత్పాదకతను పెంచుటలో వ్యవసాయ ఋణాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి. ఇతర పెట్టుబడి సాధనాలతో పాటుగా వ్యవసాయాన్ని సుస్థిరం మరియు లాభదాయకం చేయుటకు వ్యవసాయ ఋణం పాత్ర ముఖ్యమైనది. చాలా కాలం వరకు వ్యవసాయ ఋణం, ప్రైవేటు ఋణదాతల చేతిలో ఉండేది, కాని వీరు ఇచ్చే ఋణం తగినంతగా లేకపోవడంవలన రైతులపై ఎక్కువ భారం పడుట, ఋణగ్రహీతలు దోపిడీకి గురి అవడం సాధారణంగా ఉండేది. ఈ స్థితిని మార్చుటకు సహకార సంఘాలు, వ్యాపార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మొదలగు సంస్థలు ఏర్పాటుచేయబడినవి. వీటి ద్వారా సమయానికి తగినంత ఋణంను తక్కువ వడ్డీకి రైతులకు అందించటం జరుగుతుంది.

2018-19 సంవత్సరంలో సూక్ష్మస్థాయిలో ఋణ సౌకర్యాన్ని సులభతరం చేయుటకు ప్రతీ జిల్లాకు ఋణప్రణాళిక తయారు చేయబడినది.

2018-19 సంవత్సరంలో రూ. 106316.38 కోట్లు వ్యవసాయ ఋణాల క్రింద అందించుటకు ప్రతిపాదించబడినది. (జిల్లా వారి వివరాలు అనుబంధము-1లో కలవు).

వ్యవసాయ ఋణాల క్రింద లక్ష్యాలు క్రింద చూపబడినవి.

| | | | |
|---|---|---|---|
| 1. | పంట ఋణాలు | : రూ. | 76207.67 కోట్లు |
| 2. | దీర్ఘకాలిక ఋణాలు (అనుబంధ రంగాలతో) | : రూ. | 30108.71 కోట్లు |
| | **వ్యవసాయ ఋణాలు మొత్తం** | **: రూ.** | **106316.38 కోట్లు** |

## భూమి సాగు చేయు రైతులకు (కౌలు రైతులకు) ఋణాలు

ఆంధ్రప్రదేశ్‌లో చాలా మంది కౌలు రైతులు, ఎటువంటి లిఖితపూర్వకమైన ఒప్పందం లేకుండా భూమిని కౌలుకు తీసుకుంటారు. ఈ కౌలు వివరాలు ప్రభుత్వ రెవెన్యూ రికార్డులలో కూడా పొందుపరచు విధానం లేదు.

కౌలురైతులకు న్యాయం చేయడానికిగాను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, దేశంలోనే మొట్టమొదటిగా "ఆంధ్రప్రదేశ్ లాండ్ లైసెన్స్‌డ్ కల్టివేటర్ల చట్టం, 2011" తేది: 23.12.2011న రూపొందించింది. ఈ చట్టం ద్వారా అర్హత కలిగిన కౌలు రైతులకు, ఋణ అర్హత కార్డులను (ఎల్.ఇ.సి) ప్రతీ సంవత్సరం జారీచేస్తారు. ఈ ఋణ అర్హత కార్డులను సమర్పించుట ద్వారా వీరు ఆర్థిక సంస్థలనుండి ఋణం పొందుటకు, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా చేయుటకు, పంట నష్టపరిహారం పొందుటకు అర్హులు.

2018-19 సంవత్సరంలో రెవిన్యూ శాఖ వారిచే **6,13,639** మంది సాగు (కౌలుదారు) రైతులకు ఋణ అర్హత కార్డులు జారీ చేయడానికి ప్రతిపాదించబడినది. వీరు బ్యాంకుల ద్వారా ఋణం పొందే విధంగా వెసులుబాటు కల్పించడానికి ప్రణాళిక తయారు చేయడమైనది. (జిల్లా వారి వివరాలు - అనుబంధము 2లో)

## పంట ధృవీకరణ పత్రాలు (సర్టిఫికేట్ ఆఫ్ కల్టివేషన్)

- రాష్ట్రంలో ఉన్న కౌలు రైతులందరూ బ్యాంకు ద్వారా పంట ఋణాలు పొందుటకు వీలుగా ఋణ అర్హత పత్రాలతో పాటు పంట ధృవీకరణ పత్రాలను (సర్టిఫికేట్ ఆఫ్ కల్టివేషన్) జారీ చేయుట వ్యవసాయ శాఖ 2016-17 సంవత్సరం నుండి ప్రారంభించింది.
- వీటి ద్వారా బ్యాంకులు, కౌలురైతులకు ఎటువంటి తనఖా అవసరం లేకుండా రూ. 1 లక్ష వరకు పంట దిగుబడిని తనఖా క్రింద తీసుకొని ఋణాలు మంజూరు చేస్తారు. దీనివలన కౌలు రైతులందరూ పంట ఋణ సౌకర్యం పొందే వీలు కలుగుతుంది.
- కౌలు రైతులకు పంట ధృవీకరణ పత్రాలు మార్గదర్శకాలను అనుసరించి జారీ చేయవలసిందిగా అన్ని జిల్లాల అధికారులను కోరడమైనది. కౌలు రైతులు, పంట ధృవీకరణ పత్రాలు సమర్పించిన ఎడల బ్యాంకు ఋణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ మరియు పంటల బీమా సదుపాయాన్ని పొందవచ్చును.
- 2018-19 సంవత్సరంలో 5,50,000 మంది కౌలు రైతులకు పంటసాగు పత్రాలను జారీ చేయుట లక్ష్యంగా నిర్దేశించడమైనది. (జిల్లావారి వివరాలు అనుబంధము -3 లో జతపరచడమైనది).

## ఋణ లక్ష్యాలు సాధించుటకు అనుసరించవలసిన విధానాలు

- ❖ బ్యాంకులు పంట ఋణాల పంపిణీకి ప్రాధాన్యత ఇచ్చి, పంటకాలం ప్రారంభానికి ముందుగానే పంట ఋణాలు మంజూరు చేయాలి.
- ❖ బ్యాంకులు, జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ (డి.ఎల్.టి.సి) వారు పంటల వారీగా నిర్ణయించిన ఋణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) ప్రకారం పంట ఋణాలు మంజూరు చేయాలి మరియు పంటలవారీ ఋణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్సు) వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి.
- ❖ భూమి హక్కుదారు రైతులతోపాటుగా, ఋణ అర్హత కార్డులు పొందిన కౌలు రైతులకు వ్యక్తిగత లేదా జాయింట్ లయబిలిటీ గ్రూపులద్వారా గాని ఋణాలు ఇవ్వాలి.
- ❖ రెవెన్యూ శాఖవారు కౌలు రైతులకు క్రొత్త ఋణ అర్హత కార్డులు జారీ చేయడం లేదా ఇదివరకే ఇచ్చిన ఋణ అర్హత కార్డులను రెన్యువల్ చేయడం గాని చేయాలి.
- ❖ బ్యాంకువారు రైతుల సమావేశాలలో పాల్గొని, ఆర్థిక సంస్థల ద్వారా అమలు చేస్తున్న ఋణ సదుపాయాలను గూర్చి రైతులలో అవగాహన కల్పించుటకు గ్రామాలలో ఋణ శిబిరములను నిర్వహించవలెను. వ్యవసాయశాఖ వారు ఋణం పొందని రైతులను, కౌలుదారులను, పొలం పిలుస్తోంది వంటి కార్యక్రమాలలో గుర్తించి, వారు బ్యాంకులద్వారా ఋణాలు పొందేటట్లు చూడాలి.
- ❖ రైతులు నిర్ణీత కాలంలో పంట ఋణాలను తిరిగి చెల్లించుట వలన, వడ్డీ లేని ఋణాలు మరియు పావలా వడ్డీ పథకాలలో లబ్ది పొందగలరని వారికి అవగాహన కల్పించాలి. పంట ఋణాల మంజూరు, ఋణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్), తిరిగి చెల్లించుటకు నిర్ణయించిన తేది, మొదలగువాటి గురించి విస్తృతంగా ప్రచారం చేయవలెను.
- ❖ బ్యాంకులు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు / పనిముట్లకు కూడాపెద్ద మొత్తంలో ఋణాలు మంజూరు చేయాలి.

## పంటఋణాలపై పావలా వడ్డీ పథకం

ప్రభుత్వం GO. MS. NO 270 తేదీ 22.11.2011 ద్వారా 1.00 లక్ష నుండి 3.00 లక్షల వరకు పంట ఋణాలను తీసుకొని నిర్ణీత తేదీకి (గరిష్టంగా 1 సంవత్సరము వరకు) తిరిగి చెల్లించిన రైతులకు పావలా వడ్డీ పథకం ప్రకటించినది. రైతులు పంట ఋణాలపై బ్యాంకులకు 3% వడ్డీ తిరిగి చెల్లించవలెను.

2018-19 సం॥లో రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక (SDP) క్రింద 1లక్ష నుండి 3 లక్షల వరకు పావలా వడ్డీ పథకమునకై 544.00 లక్షల రూపాయలు కేటాయించింది. (బడ్జెట్ కేటాయింపులు అనుబంధము-4 లో చూపబడినది.)

## పంట ఋణాలపై వడ్డీలేని ఋణాల పథకం

ప్రభుత్వం G.O.M.S. No. 270 తేదీ 22.11.2011 ద్వారా, ఒక లక్ష రూపాయల వరకు పంట ఋణాలను తీసుకొని, సకాలంలో (గరిష్ఠంగా 1 సంవత్సరం వరకు) తిరిగి చెల్లించిన రైతులకు వడ్డీలేని ఋణాల పథకాన్ని ప్రకటించింది.

పంట ఋణం పై వడ్డీ సబ్సిడీని, రైతు పంట ఋణం తీసుకొని తిరిగి చెల్లించిన రోజు వరకు లేదా ఆయా బ్యాంకులు నిర్ణయించిన ఆఖరి తేదీని పరగణలోనికి తీసుకొని లెక్కించబడుతుంది.

G. O. R.T. No. 639 తేదీ 27.04.2013 ద్వారా, వడ్డీలేని ఋణాలు మరియు పావలావడ్డీ పథకంలో రైతులకిచ్చిన పంట ఋణాల పై వడ్డీ సబ్సిడీని చెల్లించే మార్గదర్శకాలు ప్రకటించింది.

2018-19 సంవత్సరంలో ప్రణాళికేతర వ్యయం క్రింద వడ్డీ లేని పంట ఋణాలు పథకంను ఆచరించడానికి 17200.00 లక్షల రూపాయలు కేటాయించబడినవి. (బడ్జెట్‌లో కేటాయింపులు అనుబంధము -5 లో చూపబడినవి.

## అనుబంధము-1

### 2018-19 సం॥నకు జిల్లాలవారీ వ్యవసాయ ఋణ పంపిణీ లక్ష్యాలు

రూ. కోట్లలో

| క్ర.సం. | జిల్లా | లక్ష్యాలు | | |
|---|---|---|---|---|
| | | పంట ఋణాలు | దీర్ఘకాలిక ఋణాలు | మొత్తం |
| 1 | శ్రీకాకుళం | 3294.44 | 1345.28 | 4639.72 |
| 2 | విజయనగరం | 2883.01 | 1102.32 | 3985.33 |
| 3 | విశాఖపట్నం | 3002.59 | 1503.42 | 4506.01 |
| 4 | తూర్పు గోదావరి | 8349.24 | 4049.96 | 12399.20 |
| 5 | పశ్చిమ గోదావరి | 7045.17 | 4692.28 | 11737.45 |
| 6 | కృష్ణా | 6379.32 | 2818.11 | 9197.43 |
| 7 | గుంటూరు | 11000.01 | 3099.05 | 14099.06 |
| 8 | ప్రకాశం | 6673.59 | 2639.96 | 9313.55 |
| 9 | ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు | 4856.57 | 2079.16 | 6935.73 |
| 10 | చిత్తూరు | 6169.20 | 2022.39 | 8191.59 |
| 11 | వై.ఎస్.ఆర్.కడప | 4602.13 | 1603.91 | 6206.04 |
| 12 | అనంతపురము | 5700.00 | 1043.39 | 6743.39 |
| 13 | కర్నూలు | 6252.40 | 2109.48 | 8361.88 |
| | మొత్తం | 76207.67 | 30108.71 | 106316.38 |

## అనుబంధము-2

### 2018-19 సం॥నకు LEC కార్డు పొందిన వారికి ఋణసౌకర్యానికి జిల్లాలవారీ లక్ష్యాలు

| క్ర.సం | జిల్లా | ఋణ అర్హత కార్డుల లక్ష్యం | | పరిమితికి లోబడిన ఎల్ఇసి హూల్డర్ల సంఖ్య |
|---|---|---|---|---|
| | | రెన్యూవల్ | కొత్తవి | |
| 1 | శ్రీకాకుళం | 10611 | 3122 | 13733 |
| 2 | విజయ నగరం | 8363 | 2137 | 10500 |
| 3 | విశాఖపట్నం | 10000 | 2000 | 12000 |
| 4 | తూర్పు గోదావరి | 94158 | 22795 | 116953 |
| 5 | పశ్చిమ గోదావరి | 157162 | 52736 | 209898 |
| 6 | కృష్ణా | 35804 | 30131 | 65935 |
| 7 | గుంటూరు | 37000 | 13000 | 50000 |
| 8 | ప్రకాశం | 4144 | 0 | 4144 |
| 9 | ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు | 19066 | 17173 | 36239 |
| 10 | కర్నూలు | 16275 | 15380 | 31655 |
| 11 | అనంతపురము | 34468 | 10532 | 45000 |
| 12 | వై.యస్ఆర్ కడప | 10000 | 3350 | 13350 |
| 13 | చిత్తూరు | 3696 | 536 | 4232 |
| | మొత్తం | 440747 | 172892 | 613639 |

## అనుబంధము-3

### 2018-19 సం॥నకు కౌలు రైతులకు సాగు ధృవీకరణ పత్రము జారీ చేయుటకు జిల్లా వారీ లక్ష్యాలు

| క్ర.సం | జిల్లా | లక్ష్యాలు |
|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 45000 |
| 2 | విజయ నగరం | 40000 |
| 3 | విశాఖపట్నం | 20000 |
| 4 | తూర్పు గోదావరి | 100000 |
| 5 | పశ్చిమ గోదావరి | 50000 |
| 6 | కృష్ణా | 50000 |
| 7 | గుంటూరు | 50000 |
| 8 | ప్రకాశం | 40000 |
| 9 | ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు | 60000 |
| 10 | కర్నూలు | 50000 |
| 11 | అనంతపురము | 15000 |
| 12 | వై.యస్ఆర్ కడప | 15000 |
| 13 | చిత్తూరు | 15000 |
| | మొత్తం | 550000 |

## అనుబంధము-4

### 2018-19 సం॥లో రాష్ట్ర ప్రణాళిక క్రింద రైతులకు అందించే 'పావలా వడ్డీ పథకము యొక్క కేటాయింపులు

(రూ. లక్షలలో)

| క్ర.సం | జిల్లా | బడ్జెట్ | | | | | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| | | మొదటి త్రైమాసికం | రెండవ త్రైమాసికం | మూడవ త్రైమాసికం | నాల్గవ త్రైమాసికం | మొత్తం | |
| 1 | **13 జిల్లాలు** | 136.00 | 136.00 | 136.00 | 136.00 | 544.00 | పావలా వడ్డీ బడ్జెట్ జిల్లాలకు రిలీజ్ చేయటం జరగదు. రైతులు బ్యాంకులకు తిరిగి చెల్లించిన ఋణాల ఆధారంగా పావలా వడ్డీ బడ్జెట్‌ను బ్యాంకులకు రిలీజ్ చేయడం జరుగుతుంది. |

## అనుబంధము-5

### 2018-19 సం॥లో ప్రణాళికేతర వ్యయం క్రింద రైతులకు వడ్డీలేని ఋణాల పథకము పథకము యొక్క కేటాయింపులు

(రూ. లక్షలలో)

| క్ర.సం | జిల్లా | బడ్జెట్ | | | | | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| | | మొదటి త్రైమాసికం | రెండవ త్రైమాసికం | మూడవ త్రైమాసికం | నాల్గవ త్రైమాసికం | మొత్తం | |
| 1 | **13 జిల్లాలు** | 4300.00 | 4300.00 | 4300.00 | 4300.00 | 17200.00 | వడ్డీలేని ఋణాల బడ్జెట్ జిల్లాలకు రిలీజ్ చేయటం జరగదు. రైతులు బ్యాంకులకు తిరిగి చెల్లించిన ఋణాల ఆధారంగా వడ్డీలేని ఋణాల బడ్జెట్‌ను బ్యాంకులకు రిలీజ్ చేయడం జరుగుతుంది. |